నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 08
ఏప్రిల్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

**నెల్లూరు ( మేజర్ న్యూస్ )**తాము పార్టీ వీడుతున్నట్లు ఇటీవల సోషల్ మీడియాలో తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీని వీడే ప్రసక్తే లేదని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు తేల్చి చెప్పారు. ఆదివారం నెల్లూరులోని విపిఆర్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ ఎన్ డి ఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల సోషల్ మీడియాలో తాము తెలుగుదేశం పార్టీని వీడుతున్నట్లు, తిరిగి వైసీపీలో చేరుతున్నట్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. అది అంతా అబద్ధమని, తాము తెలుగుదేశం పార్టీ తరఫునే పోటీ చేస్తున్నామన్నారు. మాకు వస్తున్న అశేష అభిమానాన్ని తట్టుకోలేక.. అవతల పార్టీ నుంచి భారీగా మా పార్టీలో చేరే విషయాన్ని జీర్ణించుకోలేక ఈ అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో



కచ్చితంగా జరిగే మా విజయాన్ని అంగీకరించలేక, వాళ్ల ఓటమిని ఒప్పుకోలేక మాపై నమ్మకం పెట్టుకున్న ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఇలా చేస్తున్నారన్నారు. మేము అవతల పార్టీలోకి తిరిగి వెళుతున్నామని అబద్ధపు ప్రచారాలు సృష్టిస్తున్నారన్నారు. ఇది పూర్తిగా అవాస్తవం. కొందరు అవతల పార్టీ వారు పనిగట్టుకుని మరీ మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాబట్టి ఇందులో ఏమాత్రం నిజం లేదు. మాకు టిడిపిలో పార్టీలో ఎలాంటి ఇబ్బంది లేదు. అందరితోనూ మంచి సఖ్యత ఉందని, పార్టీలో మాకు గౌరవం ఉందని తెలిపారు. మా విజయం మీద ఎలాంటి అనుమానం లేదని, ప్రజల నుంచి వస్తున్న స్పందనే అందుకు నిదర్శనమన్నారు. కావున తెలుగుదేశం పార్టీ అభిమానులకు, మా కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ఒకటే మాట చెబుతున్నామని, ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

### జగన్ ప్రభుత్వంలోనే

## న్యాయవాదులకు సంక్షేమం.

**-వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులను గెలిపించండి.**

**- నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి..**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**గతంలో ఎన్నడు లేని విధంగా వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం న్యాయవాదులకు అన్ని విధాలుగా ఆదుకుందని వైఎస్ఆర్ సిపి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు.

నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగం నేతృత్వంలో నెల్లూరు రామూర్తినగర్ లో ఆదివారం న్యాయవాదులు ఆత్మీయ సమావేశంలో మంత్రి, పార్టీ సర్వేపల్లి ఎమ్మెల్యే అభివృద్ధి కాకాని గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్, సిటి అభ్యర్థులు ఆదాల ప్రభాకర్ రెడ్డి,ఎండి ఖలీల్ అహ్మద్,జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేయర్ స్రవంతి తదితరులు పాల్గొన్నాను. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సిపి న్యాయ విభాగం రుపొందించిన

మిగతా 2లో

## ప్రజల నిర్ణయమే.. నాకు శిరోధార్యం

**- మాది ఇళ్లను స్థాపించే ప్రభుత్వం.. కూల్చే ప్రభుత్వం కాదు..**

**- నెల్లూరు స్మార్ట్ సిటీ మీ కల.. అది నా బాధ్యత..**

**- మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ**

**- 45వ డివిజన్ గని గుంట ప్రాంతంలో పర్యటన**

**- పెద్ద ఎత్తున నారాయణకు స్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు..**

**- నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ ఆధ్వర్యంలో టీడీపీలో భారీగా చేరికలు**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**ప్రజల నిర్ణయమే నాకు శిరోధార్యమని మాజీ మంత్రి, నెల్లూరు నగర టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన నెల్లూరు నగరం 45వ డివిజన్ గనిగుంట ప్రాంతంలో పర్యటించారు. అక్కడకు విచ్చేసిన నారాయణకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి, తాళ్లపాక అనురాధకు నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ , స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఆహ్వానం పలికారు. పూలమాలలు, దుశ్శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. జై టీడీపీ.. జైజై నారాయణ అంటూ నినాదాలు ఆ ప్రాంతమంతా మారుమోగాయి. అనంతరం నగర్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో

మిగతా 2లో

### ఆరు వందల హామీల్లో ఆరు కూడా

## అమలు చేయని చంద్రబాబు..

**మంత్రి కాకాణి..**



**పొదలకూరు(మేజర్ న్యూస్ )** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల సమయంలో 607 హామీలు ఇచ్చి వాటిలో ఆరు కూడా అమలు చేయలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. పొదలకూరు పట్టణంలోని కాకాణి రమణారెడ్డి నగర్,టైలర్స్ కాలనీల్లో ఆదివారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా రుణాల మాఫీ పేరుతో మహిళలను.. రైతు రుణమాఫీ పేరుతో రైతులను మోసగించాడని పేర్కొన్నారు. పెడతాను అనే వారి కంటే పెట్టినవాళ్లే గొప్ప అని తెలిపారు. ఏ వ్యక్తి అయితే చెప్పినవి చెప్పినట్టు

మిగతా 2లో

## ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండండి

**- చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలి**

**- రౌడీ షీటర్లను బైండోవర్ చేయండి**

**- జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆదేశం**



**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)**స్వేచ్ఛాయుత వాతావరణం లో న్యాయబద్ధంగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె ఆరిఫ్ హాఫీజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ

మిగతా 2లో

# జగన్ ప్రభుత్వంలోనే న్యాయవాదులకు సంక్షేమం.

'ఎన్నికల చట్టాలు మరియు ప్రవర్తన నియమావళి' పుస్తకాన్ని విడుదల చేశారు. న్యాయవాద వృత్తి అతి పవిత్రమైనదని చెప్పారు..
న్యాయవాదిగా స్థిరపడేందుకు లానేస్తం పథకం అన్ని విధాలుగా ఉపయోగపడుతుందన్నారు..నెల్లూరులో కోర్టు భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని విధాలుగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బ్రిటిష్ వారు ఉపయోగించిన కోర్టులను ఇప్పటికి ఉపయోగిస్తున్నామని చెప్పారు.. కోర్టుల సముదాయం నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలను సిద్దం చేసుకోవాల్సిన అవసరం ఎతైన ఉందన్నారు..న్యాయ వాదుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు..న్యాయవాదుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి నిధులు కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం న్యాయవాదుల పక్షాన నిలుస్తుందని చెప్పారు. గతంలో ఏనాడు చంద్రబాబు న్యాయవాదుల సంక్షేమం కోసం చేసింది ఎమీలేదు..న్యాయవాదులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశాడు.చంద్రబాబు లాంటి వారు న్యాయ వ్యవస్థలు వంటి వాటిని తమకు అనుకూలంగా స్వార్ధ పూరిత రాజకీయాల కోసం ఉపయోగించుకున్నారని అన్నారు. పార్లమెంటుకు అభ్యర్థిగా నాతో పాటు అసెంబ్లీ అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని ఆయన న్యాయవాదులకు విజ్ఞప్తి చేశారు..

**సాయన్న గెలుపు రాష్ట్రం మొత్తం చూసే విధంగా ఉండాలి – మంత్రి కాకాని**

నెల్లూరు జిల్లాలో పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల గెలుపు కోసం న్యాయవాదులు కృషి చేయాలని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు..సమాజాన్ని ప్రభావితం చెయగల వ్యక్తుల్లో న్యాయవాదుల పాత్ర కిలకమైనదని చెప్పారు. జగన్ గారి ప్రభుత్వం చేసిన మంచి పనుల చెప్పుకోవడానికి చాలా ఉన్నాయాని వాటిని వివరించి వైఎస్ఆర్ సిపికి ఓట్లు పడేలా చేయాలన్నారు..
నెల్లూరు పార్లమెంటుకు సమర్థవంతుడైన నాయకుడి కోసం సిఎం జగన్ గారు అందరి అభిప్రాయాలను తీసుకుని, విజయసాయిరెడ్డి గారు అయితే బాగుంటుందని,ఆయనను నెల్లూరు పార్లమెంటుకు పోటికి దింపారని అన్నారు.పార్టీ కోసం అన్ని విధాలుగా కృషి చేసిన విజయసాయిరెడ్డి గారిని పార్లమెంటుకు పంపించాలన్నారు.ఆయన గెలుకు రాష్ట్రంలో అందరికీ గుర్తుండిపోయేలా అందరూ పని చెయాలని ఆయన అన్నారు..

**మన అభ్యర్థులకు న్యాయపరమైన సలహాలు సూచనలు ఇవ్వండి– మనోహర్ రెడ్డి..**

వైఎస్ఆర్ సిపి అభ్యర్థులు నామినేషన్లు వేసే దగ్గర నుండి కౌంటింగ్ వరకు న్యాయపరమైన అన్ని సలహాలు సూచనలు ఇవ్వాలని పార్టీ న్యాయ విభాగ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి అన్నారు. ఏ సహాయం కావాలన్నా తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో న్యాయ విభాగం అన్ని సహాయ సహకారాలు అందిస్తుందన్ని చెప్పారు..మన అభ్యర్ధుల గెలుపుకు అందరం కృషి చెయాలని ఆయన పలుపునిచ్చారు..ఈ ఆత్మీయ సమావేశానికి పార్టీ న్యాయ విభాగ నాయకులు రామిరెడ్డి రోజారెడ్డి, ఉమా మహేశ్వరావు, సిద్దన సుబ్బారెడ్డి, సురేంద్ర రెడ్డి, ధనపాల్ రమేష్ ,ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆరు వందల హామీల్లో ఆరు కూడా అమలు చేయని చంద్రబాబు..

చేయకుండా మోసం చేస్తాడో.. ఎవరైతే ఇచ్చిన హామీలను అమలు చేస్తారో.. ఆలోచించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. చెప్పినవి ఎగ్గొట్టిన చంద్రబాబు కావాలా..? ఇస్తానని చెప్పి అన్నీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి కావాలా..? నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాలు అందించాడు కాబట్టే.. ఆయన నెల్లూరుకు వస్తే ప్రతి ఇంటి నుంచి ఒకరు గడప దాటి ఆయన సభలకు వచ్చి ఆశీస్సులు అందించారని తెలిపారు. తనకు తెలిసి ఒక రాజకీయ నాయకుడి వెంట జనం పరుగులు తీయడం అరుదైన చరిత్ర, రికార్డ్ అని.. అది ఒక్క జగన్మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. జగనన్న రాష్ట్రంలో వందలసార్లు బటన్ నొక్కి 2 లక్షల70 వేల కోట్ల రూపాయలు పేద ప్రజలకు అందించారని పేర్కొన్నారు. మళ్ళీ సంక్షేమ ప్రభుత్వం రావాలంటే జగనన్నను గెలిపించి, ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా కష్ట సమయంలో పేదలను వదిలేసి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హైదరాబాద్ వెళ్లిపోయాడని విమర్శించారు. తనకు కరోనా సోకినా.. ఫోను ద్వారా నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉన్నానని గుర్తు చేశారు. ఏ అవసరం వచ్చినా.. అందుబాటులో ఉంటానని ప్రతి ప్రతి ఒక్కరికి సమాచారం అందించినట్టు చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఏ నియోజక వర్గంలో చేపట్టని విధంగా మూడు కోట్ల రూపాయల విలువైన బియ్యం, వంటనూనె పంపిణీ చేసినట్లు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని నెల్లూరులోనే ఉంచేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చంద్రబాబు తనపై వచ్చిన ఆరోపణలపై సి.బి.ఐ విచారణ వద్దని కోర్టు స్టే తెచ్చుకున్నారని పేర్కొన్నారు. అయితే తనమీద సోమిరెడ్డి చేసిన ఆరోపణలకు సంబంధించి తాను సీబీఐ ని స్వాగతించానని, సిబిఐ తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని తెలిపారు. తాను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచాక మిగిలిపోయిన పనులను పూర్తి చేస్తానన్నారు. పొదలకూరు పట్టణానికి ఇకపై ప్రతిరోజూ తాగునీరు వచ్చేలా తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన పనులు చురుకుగా సాగుతున్నాయని చెప్పారు. ఎమ్మెల్సీగా, మంత్రిగా ఈ ప్రాంతం మీద పెత్తనం చెలాయించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండండి

మాట్లాడుతూస్వేచ్చాయుత వాతావరణంలో, సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అందరూ సిద్దంగా ఉండడంతోపాటు శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ విషయంలో సమిష్టి కృషి, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎన్నికల నియమ నిబంధనలు అనుగుణంగా విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని ఆదేశాలు ఇచ్చారు.అదేవిధంగా ఎన్నికల కోడ్ అమలు, పాటించాల్సిన నియమాలు, ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ, ఈవ్ టీజింగ్, నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా కట్టడి చేసేందుకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు, టోల్ ప్లాజాల వద్ద నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణా అడ్డుకట్టకు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేయాలన్నారు.అలాగే సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని, అధికారులు తప్పక సందర్శించి, గ్రామ పెద్దలు, ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లు, నేర చరిత్ర కల్గిన వారిని వెంటనే బైండోవర్ చేయాలన్నారు.నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి సమయాలలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీలు చేపట్టాలన్నారు. గత నేర చరిత్ర కలిగిన, జైలు నుండి విడుదలవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.112, ఎలక్షన్ సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, అడిషనల్ యస్.పి.(క్రైమ్స్) ప్రసాద్, అడిషనల్ యస్.పి.(ఏఆర్) శ్రీనివాసరావు, నగర డి.ఎస్.పి శ్రీనివాసులు రెడ్డి, రూరల్ డి.ఎస్.పి వీరాంజనేయరెడ్డి తో పాటు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని వీడిన 50 ముస్లిం మైనార్టీ కుటుంబాలు

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:**–ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బుచ్చి నగర పంచాయతీలోని శాంతినగర్ 9వ వార్డుకు చెందిన షేక్ కరీముల్లా, షేక్ అల్లాబక్షు, షేక్ సల్మాన్, పఠాన్ రఫీ, షేక్ ఇస్మాయిల్ మరియు దాదాపు 50 ముస్లిం మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి 9వ కౌన్సిలర్ ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు షేక్ దస్తగిర్ ఆధ్వర్యంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గారికి సమక్షంలో పార్టీలో చేరారు .బుచ్చి మండల పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి క కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలోనగర పంచాయతీ చైర్పర్సన్ మోర్ల సుప్రజా, నగర పార్టీ



అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, టంగుటూరు మల్లికార్జున్ రెడ్డి, బుచ్చి రూరల్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మేనకూరు సీతారామిరెడ్డి, ఇప్పగుంట విజయభాస్కర్ రెడ్డి, మోర్ల భరత్, చింతల చలపతి, కట్టా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నిర్ణయమే.. నాకు శిరోధార్యం



దార్ల వెంకటేశ్వర్లు వారి మిత్ర బృందం పొంగూరు నారాయణ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నారాయణ వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, నగర టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. టీడీపీ విజన్ను చూసి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. ఏ నిర్ణయమైనా ప్రజలతో మాట్లాడి వారికి సౌకర్యవంతంగా ఉంటేనే వాటిని అమలు చేస్తామన్నారు. ఇళ్లను నిర్మించడమే మాకు తెలుసు..కూల్చడం మాకు తెలియదన్నారు. ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా టీడీపీ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. మీ నెల్లూరు స్మార్ట్ సిటీ కలను.. పూర్తి చేసే బాధ్యత నాది అని ప్రజలకు హామీ ఇచ్చారు. నేను మినిస్టర్గా సర్వేపల్లి కాలువ కట్టపై ఇళ్లన్నీ తీసేస్తారని తప్పుడు ప్రచారం చేశారని , కానీ నేను ఒక్క ఇళ్లను తొలగించలేదన్నారు. కానీ వాళ్లే అక్కడ ఎన్నో ఇళ్లను తొలగించారన్నారు. ఏవైతే 80 ఇళ్లు ఉన్నాయో వారితో మాట్లాడి వారికి న్యాయం జరిగేటట్లుగా చేస్తామన్నారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చేయాలంటే సెంట్రల్, రాష్ట్రం నుంచి ఫండ్స్ కావాలన్నారు. నేను రాష్ట్రం నుంచి, వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి కేంద్రం నుంచి ఫండ్స్ తీసుకొచ్చి నెల్లూరును స్మార్ట్ సిటీగా డెవలప్ చేస్తామన్నారు. మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందనే నిర్ణయంతో టీడీపీలో చేరిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నగర డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్, దార్ల వెంకటేశ్వర్లును ఆయన అభినందించారు. ఈ ప్రాంతంలోని ఇళ్ల సమస్య ఎన్నో సంవత్సరాలదని, మన టీడీపీ ప్రభుత్వంలో వచ్చిన వెంటనే కాబోయే మంత్రి పొంగూరు నారాయణ పరిష్కరిస్తారన్నారు. నగర డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ ఎవరైతే పేదలందరూ ఉన్నారో.. వారందరూ టీడీపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన స్థానిక టీడీపీ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులు.



**కావలి మేజర్ న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా విశ్వదయ సొసైటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ బి.ఎస్సి. నర్సింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆదివారంకావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు విశ్వదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కరస్పాండెంట్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య విలువలు మరియు వ్యాధుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఒక నాటకాన్ని ప్రదర్శించారు అనంతరం కాలేజీ ప్రిన్సిపాల్ గంటా ఎస్తేర్ బ్యులా మాట్లాడుతూ, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. మన ఆరోగ్యం మన బాధ్యత అని ప్రతి ప్రతిరోజు ఆరోగ్య నియమాలు పాటించాలని అంతేకాకుండా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఆరోగ్యా నియమాలు జాగ్రత్తగా పాటిస్తే మన ఆరోగ్యం కాపాడుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాల మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ పద్మావతి, నర్సింగ్ సూపర్నెంట్ డాక్టర్ ప్రసన్న, ఆర్ఎంఓ డాక్టర్ ప్రమీల మరియు వైద్యులు ఆరోగ్య సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

## సిద్ధం సభ జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రామిరెడ్డి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మహేంద్ర లేఔట్ లో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సిద్ధం సభను విజయవంతంగా జయప్రదం చేసినందుకు కావలి నియోజకవర్గం ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.సిద్ధం సభ విజయవంత అయిన సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు నూతన ఉత్సాహాన్ని నింపిందని అలాగే గెలుపు అదే బాటలో ఉంటుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు కావాలన్నా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అలాగే నెల్లూరు ఎంపీ విజయ్ సాయి రెడ్డిని కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ప్రతాప్ కుమార్ రెడ్డి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆదివారం ముసునూరు దివ్యాంగుల కాలనీలో దివ్యంగులకు హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు గని భాష మాట్లాడుతూ, రంజాన్ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే దివ్యాంగులకు ఆహార ప్యాకెట్స్ అందజేసినట్లు తెలిపారు. కావలి పట్టణంలో తుఫాన్ నగర్ మసీదు కమిటీ యూత్ కి మరియు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు మండవ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి లోకి రోజురోజుకి ఎక్కువవుతున్న చేరికలు-మాజీ మంత్రి సోమిరెడ్డి..



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**తెదేపా లోకి రోజురోజుకు చేరికలు ఎక్కువైతున్నాయి. తాజాగా ఆదివారం విఘ్నేశ్వరపురం కాలనీకు చెందిన యువ నాయకుడు కొంగర నరేంద్ర తన అనుచరులు ఇరవై కుటుంబాలతో కలిసి సోమిరెడ్డి సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. కాగా కొంగర నరేంద్ర తల్లి కొంగర సరస్వతి గతంలో తెదేపా మహిళా మండల అధ్యక్షురాలిగా వున్నారు. రాజకీయ నేపథ్యం వున్న కుటుంబం నుండి వచ్చిన నరేంద్రకు స్థానికంగా మంచి అనుచర వర్గం వుంది. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో మారుతీ నగర్, అయ్యప్ప నగర్ నుండి తమ అనుచర వర్గం అయినటువంటి మరి కొన్ని కుటుంబాలు తెదేపా లోకి చేరబోతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.



సంగం లోని శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లు శేష వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ముందుగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి శేష వాహనంపై కొలువుదీర్చారు.ప్రత్యేక పూజల అనంతరం మంగళవాయిద్యాల మధ్య స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం గ్రామ పుర వీధుల్లో వైభవంగా సాగింది. భక్తులు నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పెద్ద గూడెమ్మ తల్లి కాపాడమ్మా...... మేళతాళాలతో గ్రామ పొంగళ్ళు



**ముత్తుకూరు, ఏప్రిల్ 7 (మేజర్ న్యూస్)** అమ్మ తల్లి కాపాడమ్మా.... పెద్దగూడెమ్మ రక్షించమ్మా అంటూ గ్రామ దేవతకు బ్రహ్మ దేవం గ్రామస్తులు పొంగళ్ళు నివేదన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉగాది పండుగ ఏ నెలలో వస్తుందో దాని ప్రకారం సాంప్రదాయపద్ధంగా రెండు రోజులు ముందుగానే గ్రామ దేవతకు పొంగళ్ళు పెట్టుకోవడం ఆనవాయితీ. ఈ తరుణంలో ఆదివారం పొంగళ్ళు కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణం వద్ద గ్రామస్తులు చేపట్టారు. ఈనెల 5వ తేదీన ప్రారంభమైన రోజు వారి కార్యక్రమాలు చివరి రోజుకు పొంగళ్ళు కార్యక్రమంతో ఘనంగా ముగిసినవి. ఆలయం వద్ద చలువ పందిర్లు వేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ చర్యలు తీసుకుంది. పెద్ద గూడెమ్మ, పోతురాజు స్వామి వార్ల పొంగళ్ళు కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. విశేష పుష్పలంకరణతో అమ్మవారు అయ్యవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళా భక్తులు పొంగళ్ళు పొంగించినారు. అదేవిధంగా ఉత్సవ విగ్రహాలు గ్రామంలో ప్రతి వీధులో ఊరేగినాయి. భక్తులు నైవేద్యాలు సమర్పించారు. కోలాహాలంగా పొంగళ్ళు జరిగినాయి. అదేవిధంగా విచ్చేసిన భక్తులకు మజ్జిగ పంపిణీ జరిగింది. ఇది ఇలా ఉండగా గ్రామ దేవతను పలువురు ప్రముఖులు దర్శనం చేసుకున్నారు. మండల వైకాపా అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, ఆయా పార్టీల కార్యకర్తలు అనుబంధం సంఘాల నాయకులు దర్శనం చేసుకోవడం జరిగింది.

# 40 వేల మెజార్టీతో మేకపాటి గెలుపు ఖాయం

### వైసీపీ కన్వీనర్ మాలకొండా రెడ్డి



**జలదంకి, మేజర్ న్యూస్ :**ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో 40 వేల ఓట్లు మెజార్టీతో గెలుపు సాధించడం ఖాయం అని వైసీపి కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ఈ రాష్ట్రంలో సంక్షేమం పెద్దపేట వేచారని ప్రభుత్వ పొలాలు అందని కుటుంబం ఏదీ లేదని జగన్మోహన్ రెడ్డి పథకాలే వైసిపి గెలుపు దహోదమవుతాయని ఆయన అన్నారు. నెల్లూరు పార్లమెంటు విజయసాయి రెడ్డి రెండు లక్షల ఓట్ల ఆధిక్యం సాధించబోతున్నారని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గంఒక చిత్రం పూర్తి స్థాయిలో మారబోతుంది నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు తాగునీరు అమించాలన్న సంకల్పంతోఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల ఉన్నారని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ పెరుగుతున్న జనాధారణ చూసి ఓర్వలేక కొందరు వీడియోలు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పెట్టడం సమంజసంకాదని అన్నారు. జరిగిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పర్యటన కూడా జనం వెళ్లిపోయారని ఆ విషయం కూడా గుర్తు చేసుకోవాలని అన్నారు.ఉదయగిరి నియోజవర్గ అభివృద్ధి చేసిందంటే అది కేవలం మేకపాటి కుటుంబికుల చొరవతోనే అన్న విషయాన్ని నియోజకవర్గ ప్రజలుఎప్పుడు గుర్తించాలని తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఏకతాటిపై నిలబడి పార్టీలకు అతీతంగా మేకపాటి గెలుపు కోసం పాటుపడాలనిసందర్భంగా పిలుపునిచ్చారు.



సంగం లో ఇంగ్లాండ్ దేశానికి చెందిన బైక్ రైడర్ సందడి చేశారు.ఇంగ్లాండ్ నుండి చెన్నై కి చేరుకున్న ఆయన ఈరోజు నుండి బైక్ రైడింగ్ ప్రాంబించారు.బుల్లెట్ బైక్ మీద ఉన్న ఇష్టం తో బైక్ రైడింగ్ చేస్తున్నట్లు తెలిపారు.11 దేశాలు..18 వేల కిలోమీటర్లు నాలుగు నెలలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు.ఇండియా..ఇంగ్లాండ్ కలిసి మెలిసి ఉండాలని అన్నారు.తాను ఒక ఆర్కిటెక్చర్ అని ప్రధానంగా బైక్ రైడింగ్ సమయం లో పలు చారిత్రాత్మక కట్టడాలు,ఆలయాలను సందర్శించి వాటి ప్రాముఖ్యత గురించి తెల్సుకుంటానని అన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి-అభివృద్ధి ఏమిటో చూపిస్తా..!

**-ఒక్క అవకాశం ఇవ్వండి-అభివృద్ధి ఏమిటో చూపిస్తా..!**

**పల్లె పల్లెకు కాకర్ల కాకర్ల బ్రహ్మరథం పట్టిన పల్లెవాసులు**



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం లోని ఏ కిస్తీపురం చింతలపాలెం ఆరవీడుపల్లి చంద్రపడియ తొగటపాలెం బుక్కాపురం మరియు ఎస్సీ ఎస్టీ కాలనీలలో, ఆదివారం పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమ సందర్భంగా ఇంటింటి ప్రచారాన్ని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లె ప్రజలు బ్యాండ్ మేళం బాణా సంచాలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ సురేష్ అన్న నీ వెంటే మేము అంటూ ఇంటింటి ప్రచారంలో ఆయన వెంట నడిచారు. ప్రతి ఇంటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగు దేశాన్ని గెలిపించాలని కాకర్ల సురేష్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ పురిటిగడ్డ పై మమకారంతో జీవితాల్లో వెలుగులు నింపేందుకు వచ్చానని ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి కొన్ని జీవితాలు మారుస్తానని ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రతి పల్లెలో టిడిపి నాయకులు అభి మానులు కాకర్ల సురేష్ ని శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు. ఏ కిస్తీపురం పంచాయతీలో మాజీ సర్పంచ్ దాట్ల కృష్ణారెడ్డి సర్పంచ్ దాట్ల రమణారెడ్డిలో కలిసి కాకర్ల సురేష్ వెంట నడిచి పేరుపేరున పలకరించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించాలన్నారు. అన్నదాన ప్రభు ఆరోగ్య ప్రదాత అభాగ్యుల ఆపద్బాంధవుడు కాకర్ల సురేష్ అని ఆయన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దంతులూరు వెంకటేశ్వరరావు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి ఎంపీటీసీలు వనిపెంట హైమావతి కాటం ప్రసన్న యాకసిరి భవాని గణపం సుదర్శన్ రెడ్డి భయపరెడ్డి కేశవులు రెడ్డి నీలం పెరుమాళ్ళ ఆరికొండ శ్రీనివాసులు బయ్యపు రెడ్డి కేశవులురెడ్డి దాట్ల రమేష్ జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్ వంశీధర్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు జిల్లా కార్యదర్శి మారెళ్ళ బ్రహ్మరెడ్డి ఉదయగిరి మాజీ అధ్యక్షులు నారాయణరెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నేటి శ్రీనివాసులు రెడ్డి వరికుంటపాడు మండల అధ్యక్షులు ఏనుగుప్రభాకర్ రెడ్డి దుత్తలూరు మండల అధ్యక్షులు సుండి హరి గోపాల్ రెడ్డి జలదంకి మండల అధ్యక్షులు కంచర్ల శరత్ బాబు మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిరుపతి రెడ్డి వింజమూరు మండల అధ్యక్షుడు దేగ మధు యాదవ్ మండల నాయకులు ఆయా గ్రామాల నాయకులు జనసేన బిజెపి తెలుగుదేశంనాయకులుకార్యకర్తలుఅభిమానులుమహిళలుపెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అన్ని రకాలుగా అండదండలందిస్తా..

### మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**పొదలకూరు, ఏప్రిల్ 7 (మేజర్ న్యూస్ )** ఆర్యవైశ్యులు వివాదాలకు దూరంగా ఉంటారని.. సౌమ్యంగా వ్యవహరిస్తారని.. వారికి ఎల్లప్పుడూ తన అండదండలందిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరులో ఆదివారం రాత్రి జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పొదలకూరు మండలంలోని ఆర్యవైశ్యులతో తన తండ్రి కాకాణి రమణారెడ్డి హయాం నుంచి మంచి సంబంధ బాంధవ్యాలు ఉన్నాయని చెప్పారు. ప్రతి ఎన్నికల సమయంలో వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయానికి రావడం .. అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం.. ఆర్యవైశ్యులతో ఆత్మీయంగా మాట్లాడడం తనకు ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. 1999 నుంచి 2019 వరకు తాను పోటీ చేసినా.. తాను ఎవరికైనా మద్దతు ఇచ్చినా.. ఓటమి లేకుండా, విజయాలు సాధిస్తూ వచ్చానని చెప్పారు. పొదలకూరు మండలం తనకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తోందని తెలిపారు. ఆర్య వైశ్యులు తన సొంత కుటుంబ సభ్యులు వంటి వారని చెప్పారు. దేన్నైనా తట్టుకొని నిలబడే మానసిక ధైర్యం ఆ దేవుడు తనకు, తన కుటుంబానికి ఇచ్చారని పేర్కొన్నారు. ఉధృతంగా అల వచ్చినప్పుడు సంయమనం పాటించి ..తలవంచితే కాళ్ళ కింద నుంచి అల వెళ్ళిపోతుందని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం తిరుపతి జిల్లాలో కలవకుండా నెల్లూరు జిల్లాలోనే ఉండేలా ముందస్తుగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

**-పొత్తుల పార్టీల వారు చిత్తు కావడం ఖాయం**

**-కరటంపాడు ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే మేకపాటి**

**-ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మేకపాటి**



**ఆత్మకూరు, మజేర్ న్యూస్ :**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమ పాలన అందించారని, ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కోరారు. ఆదివారం ఆత్మకూరు మండలం కరటంపాడు, సాతానుపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలకు వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. గడచిన ఐదేళ్లలో జగనన్న అందించిన సుభిక్ష పాలనను ప్రజలకు వివరించి మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే ఆ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మరిన్ని ప్రజా ఉపయోగకరమైన పనులు చేపడుతారని అన్నారు. ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదినే పించను అందించామని, దీనిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు వాలంటీర్ల వ్యవస్థ సేవలను అడ్డుకుని పించన్ దారులను కష్టాలకు గురిచేశారన్నారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందచేశారని, ఒక్క కరటంపాడు పంచాయతీ పరిధిలోని రూ.12.63కోట్ల మేర డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా అందచేయడం జరిగిందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.22 లక్షలు అందచేయధం జరిగిందని అన్నారు. పంచాయతీ పరిధిలో 171 మంది రైతులకు సంబంధించిన సుమారు 140 ఎకరాలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. గత ఐదేళ్ల కాలంలో జగనన్న ఇంతటి సంక్షేమాన్ని అందించారని, రానున్న రోజుల్లో కరటంపాడు పంచాయతీకి చేయబోయే పనులను సైతం ఇప్పుడే తెలుపుతున్నామని అన్నారు. కమ్యూనిటి హాల్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, బస్ షెల్టర్ ఏర్పాటుతో పాటు పంట కాలువకు సిమెంట్ కాంక్రీట్ నిర్మాణం, శ్మశానానికి మౌళిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేస్తామని వివరించారు. సంక్షేమ సారధి జగనన్నను ఎదుర్కొనేందుకు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఒక్కటే పోటి చేయలేక ఒక సినిమా యాక్టర్ ను ముందు తీసుకొచ్చారని, అతనితో కూడా పనికాదని తెలుసుకుని ఢిల్లీకి పరుగెత్తి టిక్కెట్లు అందించి మరీ పొత్తులు పెట్టుకున్నారని, ఇలా పార్టీల పొత్తులతో పడి ప్రజలతో పొత్తు మరచిపోయారని, వారిని ప్రజలందరూ చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. సంక్షేమాభివృద్ధి కోసం జగనన్న ప్రజలతో పొత్తు పెట్టుకున్నారని, రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో పోటి చేస్తున్న వైఎస్సార్సీపీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలన్నారు. ప్రజలే ఆయన వారధులుగా మారి మరోమారు సారధ్య బాధ్యతలు అప్పగించాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్సార్సీపీలో చేరడంతో వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కరటంపాడులోని మస్జీదే అక్సాలో ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి తొలుత ప్రత్యేక దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ముస్లీం సోదరులకు ముందస్తుగానే రంజాన్ మాస శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాలరెడ్డి, మండల జె సి ఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ ఉంటా దొరస్వామీ యాదవ్, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్త్వలు, అభిమానుకు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అంతం బిజెపి పంతం

ముత్తుకూరు ఏప్రిల్ 7( మేజర్ న్యూస్) అవినీతి అంతం బిజెపి పంతం నినాదమే మా సిద్ధాంతమని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని పార్టీ యొక్క 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహించారు. దేశ ప్రతిష్టను ప్రధానమంత్రి మోడీ పెంచుతూ ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వేళ్ళపాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడారు పార్టీ నాయకులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ సర్వేపల్లి ఇన్చార్జ్ కాకుటూరు రవీంద్ర రెడ్డి మాట్లాడుతూబీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూర్యాలీ చేపట్టామని చెప్పారు.

మండల పార్టీ అధ్యక్షులు సంపత్ రెడ్డి మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ భాజపా అభ్యర్థి వరప్రసాదరావు గెలుపుకు విశేషంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా తిరుపతి జిల్లా అధ్యక్షుడు మోహన్ బాబు ,పార్టీ మండల కార్యదర్శి ఈపూరు శివ, అశోక్, గోపాల్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి లో చేరిన కొత్తపల్లి గ్రామస్తులు

అనుమ సముద్రంపేట మేజర్ న్యూస్ ఏ.ఎస్.పేట మండలంలోని గుడిపాడు పంచాయతీ, కొత్తపల్లి గ్రామానికి చెందిన పొలిమేరు నాగేశ్వర్ రెడ్డి, కాటం రవీంద్రారెడ్డి, దుద్దుగుంట మాధవరెడ్డి, పొలిమేరు బాలెడ్డి, పొలిమేరు సుబ్బారెడ్డి, మొలక మాలకొండ రెడ్డి, దుద్దుగుంట తిరుపతిరెడ్డి, బుర్ర తిరుపతిరెడ్డి, పోలిమేరు మహేష్ రెడ్డి, గణేషన పిచ్చిరెడ్డి, లక్కీరెడ్డి లక్ష్మిరెడ్డి, బుర్ర వెంకటరెడ్డి, అట్లా కొండారెడ్డి, పొలిమేరు సుబ్బారెడ్డి, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి వీరితో పాటు మరో 30 కుటుంబాలు మాజీ మంత్రి వెంకటగిరి శాసనసభ్యులు ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు మండల సీనియర్ నాయకులు నంది వివేకానంద రెడ్డి , రాజోలు సొసైటీ మాజీ



అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు దేవరాల హజరత్తయ్య పైడి శ్రీనివాసులు పాల్గున్నారు

## టిడిపిలోకి చేరికలు

**వరికుంటపాడు మేజర్ న్యూస్** వరికుంటపాడు పాడు మండలం తోటల చెరువుపల్లి గ్రామంలో టిడిపి నాయకులు పత్తి రవికుమార్ ఆధ్వర్యంలో ఉదయగిరి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో ఆదివారం ఎస్సీ కాలనీలో సుమారు 15 మంది వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోనికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పచ్చి రవికుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ టిడిపిలో చేరినట్లు తెలిపారు. ప్రజలను భాగస్వాంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికలలో పోటీ చేస్తున్న నెల్లూరు పార్లమెంటు



సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఉదయగిరి ఉమ్మడి అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**చేజర్ల, మేజర్ న్యూస్:**చేజర్ల మండలం ఆదూరుపల్లి మానస క్లినిక్ డాక్టర్ సోము సుబ్రహ్మణ్యం ఆధ్యర్యలో ఆదివారం జరిగిన ఉచిత న్యూరో వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. నెల్లూరు యామిని న్యూరో కేర్ డాక్టర్ అద్దేపల్లి యామిని రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఎక్కువగా ఉండటం వల్ల, అధిక బరువులు మోయడం వల్ల మోకాళ్ళ నొప్పులు, వెన్నెముఖ, మెడ నొప్పులతో బాధపడుతున్నారన్నారు. పట్టణాలకొచ్చి వైద్యం చేయించుకోవడం కష్టంగా ఉంటుందన్న ఉద్దేశ్య%శీ%తో గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఆదివారం జరిగిన ఈ వైద్య శిబిరానికి 113 మంది హాజరయ్యారు అని మానస క్లినిక్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రోగులకు ఉచితంగా మందులను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రి సిబ్బంది, ల్యాబ్ అసిస్టెంట్ లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

### న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు లో జరిగిన న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో వై ఎస్ ఆర్ సి పి నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి , నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి , సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తో కలిసి వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగం రుపొందించిన 'ఎన్నికల చట్టాలు , ప్రవర్తన నియమావళి' అనే పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు అండగా వైసిపి ప్రభుత్వం ఎన్నో సేవలు అందించిందని తెలిపారు.

### సాయుధ దళాల కవాతు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని సాయుధ దళాలు ఆదివారం నాడు పోలీసులు కవాతు నిర్వహించాయి. మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ, దామరమడుగు, పంచేడు, పెనుబల్లి, జొన్నవాడ గ్రామాల్లో ఈ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ హైమారావు మాట్లాడుతూ ప్రజలు ఎవరు భయపడకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలలో ధైర్యం నింపేందుకు మీకు అండగా మేము ఉన్నాం అని చెప్పేందుకు ఈ కవాతు నిర్వహించామన్నారు. ప్రజలు ఏ సమస్య ఉన్న ఏ సమయంలోనైనా పోలీసులకు తెలుపుకుంటే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కవాతులు కేంద్ర బలగాలతో పాటు ఏ ఎస్ ఐ జాకీర్, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## నేడే తెలుగుభారతి ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరులోని మేధా ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో సోమవారంతెలుగుభారతి సేవా సమితి ఆధ్వర్యంలో ముందస్తుగా క్రోధి నామ సంవత్సర ఉగాది సంబరాల కార్యక్రమం నిర్వహిస్తామని సమితి ప్రచార కార్యదర్శి కలిశెట్టి రవీంద్ర కుమార్ తెలిపారు. సాయంత్రం 6గంటల నుండి సమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు అధ్యక్షతన సంబరాలు నిర్వహిస్తామని, విసిష్ట అతిధిగా శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి పాల్గొంటారని రవీంద్రబాబు తెలిపారు. కుమారి లక్ష్య చే స్వాగత నృత్యం, జ్యోతి ప్రజవలం, ప్రార్ధన, 7గంటలకు మేధా స్కూల్ విద్యార్థులచే మాతెలుగుతల్లికి అభినయ నృత్యం, 7.30గంటలకు సభాకార్యక్రమం, ప్రధాన కార్యదర్శి ఏ పి వెంకటరెడ్డి నివేదిక కార్యక్రమాలు, %వివ%. రవీంద్రకుమార్ చే ఉగాది ప్రాసస్త్య కార్యక్రమం జరుగుతుందన్నారు. జి. రామిరెడ్డి చేత అతిధులు, దాతలకు సన్మానాలుంటాయాన్నారు. 8గంటలకు వివిధ పాఠశాలల, సమితి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## .భలేప్రతిభ చూపి బంగారుపతకం సాధించిన యశ్వంత్ -అభినందనలపరంపర



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విద్యలో, విజ్ఞనంలో, విద్యాసంబంధిత అన్ని అంశాల్లో అత్యంత ప్రతిభ చూపిన ఆత్మకూరుకు చెందిన విద్యార్థి వేలమూరు సాయియశ్వంత్ బంగారుపతకాన్ని కైవసం చేసుకొని అటూ అధ్యాపకబృందం, ఇటు బంధుమిత్రబృందం ప్రశంశలందుకోగా యశంత్ తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేకుండా ఉంది. ఆత్మకూరుకు చెందిన వేలమూరు చంద్రశేఖర్(సంగం ఉన్నతపాఠశాల ఉపాధ్యాయుడు.)-మారుతీలక్ష్మి(వాసిలి ఉన్నతపాఠశాల ఉపాధ్యాయిని.)దంపతుల కుమారుడు వేలమూరి సాయియశ్వంత్ ఐఏఎంబిలో ఇ.పి.జి.పి(ఎగ్జిక్యూటివ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్) కోర్సు పూర్తిచేశారు. బెంగుళూరులోని అత్యంత ప్రతిష్టాత్మక ఐఐఎంబి( ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్)లో జరిగిన 49వ స్నాతకోత్సవంలో సాయియశ్వంత్‌కు పట్టాతోపాటు ఓవరాల్‌ప్రతిభా విద్యార్థిగా గుర్తించి బంగారుపతకాన్ని కూడా ప్రముఖుల చేతులమీదుగా అందజేశారు. అత్యంత ప్రతిభావిద్యార్థిగా నిలిచిన యశ్వంత్ ప్రాంగణ ఎంపికల్లోనే ప్రాధాన్యతగల కంపెనీలో అత్యంత గౌరవప్రధమైన వేతనంతో ఉద్యోగానికి కూడా ఎంపికయ్యాడు. యశ్వంత్‌ను వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు కూడా అభినందనలతో ముంచెత్తారు.

## ఒలంపియాడ్‌లో రాష్టపతకాలు పొందిన ప్రగతిస్కూల్ విద్యార్థులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయిలో ఐఐటిగ్రాండ్ ఒలంపియాడ్‌లో ఆత్మకూరు ప్రగతి ఇంగ్లీషుమీడియం స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ప్రధమ,ద్వితి,తృతియ ర్యాంకులు సాధించారు. ఆదివారం గుంటూరులోని ఈ అభ్యాస్‌అకాడమి సియివో ఆధ్వర్యంలో జరిగిన 10వ అభ్యాసోత్సవ్ కార్యక్రమంలో ఈవిద్యార్థులకు ప్రశాంశాపత్రాలు అందించడంతోపాటు ఈ స్కూల్ కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈస్కూలుకు చెందిన 9వతరగతి విద్యార్థి వి.జగన్, 8వతరగతి విద్యార్థిని ఎస్.శ్రావ్యలు రాష్ట్ర ప్రధమ ర్యాంకు పొందారు. 7వతరగతి విద్యార్థి కె.అజయ్ రాష్ట్ర ద్వితియ ర్యాంకును పొందగా 6వతరగతి విద్యార్థిని ఏ.ఉషా తృతయ ర్యాంకు పొందారు. వారిని ప్రముఖులు అభినందించి ప్రశాంశాపత్రాలు అందించడంతోపాటు ఈ స్థానాలు సాధించిన స్కూల్ కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్‌రెడ్డిని శాలువాలు, మెమొంటో, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు. తమ స్కూలు విద్యార్థులు ప్రతిభచూపి రాష్ట్ర స్థాయిలో ప్రధమ,ద్వితియ, తృతియ స్థానాలు పొందడం అత్యంత సంతోషదాయకమని రామ్మోహన్‌రెడ్డి పేర్కొంటూ ఆ విద్యార్థులను అభినందించారు. స్కూల్ డైరెక్టర్ అమరావతి, ఉపాధ్యాయబృందం కూడా ఆ విద్యార్థులను అభినంందించారు.

# ఎన్నికల సెక్టార్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-మాక్‌పోల్, పోల్ పటిష్టంగా నిర్వహించాలి**

**-తప్పిదాలంటే చర్యలు కఠినమే**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో సెక్టోరల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్‌రోజు, ముందు రోజు జాగ్రత్తగా ఉండాలని, మాక్ పోలింగ్‌ను పటిష్టంగా నియమావళి ప్రకారం నిర్వహించాలని, ఏదేని తప్పిదాలుంటే చర్యలు కఠినతరంగా ఉంటాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం ఆత్మకూరుకు విచ్చేసి స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో ఏర్పాటు చేసిన ఎలక్టోరల్ అధికారుల అవగాహనా సదస్సులో పాల్గొని ప్రసంగించారు. రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులకు వారధిగా సెక్టార్ అధికారులు వ్యవహరించాలని, పోలింగ్ ముగిసే క్షణం వరకు ఎన్నికల నియమావళిప్రకారం వ్యవహరించాలని, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన కోరారు. పోలింగ్ రోజు నిర్వహించాల్సిన విధులగురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. పోలింగ్ ముందురోజు, పోలింగ్ రోజు సెక్టార్ అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. తమ పరిధిలో పోలింగ్‌కేంద్రాల వివరాలు, రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పి.వో, ఏ.పి.వోల శిక్షణా కార్యక్రమాలకు సెక్టార్ అధికారులు తప్పకుండా హాజరై పర్యవేక్షించాలన్నారు. సోక్టోరల్ అధికారులు ఇవిఎంల నిర్వహణపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్‌యూనిట్లు అమర్చుకోవడం, అభ్యర్థుల పేర్లు, గుర్తులను జాగ్రత్తగా బ్యాలెట్‌యూనిట్లలో ఏర్పాటు చేసుకోవాలని, ఇ.వి.ఎంబ్యాటరీ, పేపర్‌రోల్ పరిశీలించుకోవాలన్నారు. హ్యాండ్‌బుక్‌ను నిశితంగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. మే13న పోలింగ్ రోజున మాక్‌పోల్ ప్రక్రియపట్ల పివోలు, ఏపివోలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత క్లోజ్‌బటన్‌నొక్కి పివో డయిరీలో టైమ్ నోట్ చేసుకోవాలని, సురక్షితంగా ఇవిఎంలను రిసెప్షన్‌సెంటర్లకు చేర్చాలని ఆయన సూచించారు. మే8వతేదీలోగా ఓటర్లకు ఓటరుతెలిపే వివరాల స్లిప్పులను ఇంటింటికెళ్ళి పంపిణీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించి అన్నిరకాల సర్టిఫికేట్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.మధులత తదితరులు పాల్గొన్నారు.

# "ఆనం" , "వేమిరెడ్డి" కివిజయం చేకూర్చాలి

**ఆత్మకూరు అభివృద్ధికి బాటలు వేయాలి**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాకామాత్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి అందరూ ఓట్లేసి గెలిపించాలని, ఆయనకు వేసే ఓటు అభివృద్ధికి చోటు అని, ఆయన ఆత్మకూరు అభివృద్ధిప్రధాత అని, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సేవాప్రదాత అని, ఆయనకూడా ఓట్లేసి విజయం చేకూర్చాలని, ఈ ఇరువురికి విజయం చేకూరిస్తే ఆత్మకూరు నియోజకవర్గంలో మరింత అభివృద్ధికి బాటలు వేసినట్లేనని ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, టిడిపి నాయకుడు దాసరిమధుసూధనరావులు పేర్కొన్నారు. తెలుగుదేశం బిఎల్‌ఏలు కాపా వెంకటపుబ్బయ్య, మునగల వెంకటరమణ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో స్థానిక 4వవార్డుపరిధిలో బాబుష్యూరిటి-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ముమ్మరంగా ఇంటింటా పర్యటించారు. తెలుగుదేశం కరపత్రాలను అందరికీ అందజేశారు. ఇళ్ళలో, దుకాణాల్లో, వాహనాలపై వెళుతున్న వారందరికి కరపత్రాలు అందజేసి టిడిపి అభ్యర్థులకు ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్ళలో అభివృద్ధి పడేకేసిందని, గతంలో ఐదేళు ్య శాసనసభ్యులుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన రామనారాయణరెడ్డి ప్రగతిని పరుగులు తీయించి రికార్డు సృష్టించారని, నియోజకవర్గ చరిత్రలో ఎవరూ సాధించలేని అభివృద్ధి ఆనం సాధించారని, ఆయన ఆత్మకూరు అభివృద్ధి ప్రదాతగా నిలిచారని సూరా, దాసరిలు పేర్కొన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పాలనాదక్షుడని, అపార అనుభవశాలిఅని, అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా సాధించిన, సాధించగలిగే నేత అని వారు పేర్కొన్నారు. అందరూ ఆత్మకూరు అభివృద్ధిని ఆకాంక్షించాలని, ఆనంకు ఓట్లేసి అఖండవిజయం చేకూర్చాలని కోరారు. ఆత్మకూరు మున్సిపాలిటీ గతంలో ఆనం హయాంలో అనూహ్యంగా అభివృద్ధిచెందిందని, మళ్ళీ అలాంటి అభివృద్ధి జరగాలంటే అందరూ ఆయనను ఆశీర్వదించాలని, ఆదరించాలని, ఓట్లేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దాసరి బాలకృష్ణ, దేవరాయపల్లిధనుంజయ,యర్రంరెడ్డిసురేష్‌రెడ్డి,యువనాయకులు పాల్గొన్నారు.

# 18 వ డివిజన్ సర్వేపల్లి కాలువ కట్టపై ఎన్నికల ప్రచారంలో విపిఆర్

**- ప్రతి ఇంటివద్ద మంగళ హారతులతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి స్వాగతం పలికిన ప్రజలు.**



**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**ఎన్నికలకు ఇక 35 రోజుల సమయం ఉందని, ప్రతి ఒక్కరూ సిద్ధం అవ్వాలని నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి 18 వ డివిజన్ సర్వేపల్లి కాలువ కట్టపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, శ్రీధర్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల జన సందోహం మధ్య ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అండగా ఉంటామన్నారు. నేను ఎప్పుడూ నెల్లూరులోనే ఉంటానని, నెల్లూరులో లేని వ్యక్తులు నాపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ఇక 35 రోజుల్లోనే ఉన్నాయని, నాపై పోటీ చేసే వ్యక్తులు ఈ 35 రోజులు మాత్రమే కనిపిస్తారన్నారు. కాబట్టి మీకోసం మీ మధ్య ఉండే మమ్మల్ని గెలిపిస్తే మీకు అండగా నిలుస్తామన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..ఇష్టారీతిన కరెంటు చార్జీలు, నిత్యావసరాల ధరలు పెంచి, సామాన్య, మధ్యతరగతి ప్రజలను పీల్చి పిప్పి చేసింది ఈ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.

## చెముడుగుంట ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి సోమిరెడ్డి.



**వెంకటాచలం, (మేజర్ న్యూస్ )** వెంకటాచలం మండలంలోని చెముడు గుంట గ్రామంలో ఆదివారం సాయంత్రం జరిగిన ఎన్నికల ప్రచారంలో సోమిరెడ్డి పాల్గొన్నారు. సోమిరెడ్డికి చెముడు గుంట ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. సోమిరెడ్డి మాట్లాడుతూ... సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో కాకాని గోవర్ధన్ రెడ్డి చేతుల్లో నిలువు దోపిడికి గురైందని మాజీ మంత్రి సోమిరెడ్డి ఆరోపించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని చేసిందల్లా దోచుకోవడం, దాచుకోవడం అన్నారు. బూడిద, మట్టి, తెల్లరాయి , క్వాజ్ వంటి ప్రజా సంపదలను కొల్లగొట్టి కోట్లాది రూపాయలను దాచుకున్నారన్నారు.కాకాణి చేసిన దోపిడీ, అరాచకాలతో సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందని విమర్శించారు. నకిలీ పత్రాలు, నకిలీ మద్యం కేసులతో పాటు కాకాని చేసిన పాపాలకు ఆయన అనుభవించక తప్పదని హెచ్చరించరు. ఈ కార్యక్రమంలో కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్, గుమ్మడి రాజా యాదవ్, బొమ్మి సురేంద్ర, దొడ్ల అశోక్, మావిళ్ళపల్లి శ్రీనివాసులు నాయుడు, కుంచి శ్రీనివాసులు యాదవ్, బోను బోయిన ప్రసాద్, భయ్యా కళాధర్, కుంకాల మల్లికార్జున్ గుర్రం ప్రసాద్ వేంబులూరు మస్తానయ్య, ప్రసాద్ ,రోహిత్, సుమంత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**వరికుంటపాడు మేజర్ న్యూస్** ఎన్నికల్లో టిడిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలని మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు అన్నారు ఈ సందర్భంగా వరికుంటపాడు మండల పరిధిలోని పెద్దిరెడ్డి పల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ బాబు సూపర్ సిక్స్ కరపత్రాలను మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు టీడీపీ అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అన్యాయాలు, అరాచకాలపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు మీ అమూల్యమైన ఓటుతో రానున్న ఎన్నికల్లో పోటీ చేయుచున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఉదయగిరి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, యూనిట్ ఇన్చార్జి నాదెండ్ల రాజా, సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు,మాజీ సొసైటీ అధ్యక్షులు పావులూరి రవీంద్రబాబు, కామేపల్లి వెంకటరత్నం, ఆంధ్ర బాల గురువారెడ్డి, గొడుగులూరి మాలకొండ రాయుడు, వేమూరి మధు, షేక్ మాలకొండ రాయుడు, పావులూరి నాగేశ్వరరావు, బయన్న, గురుస్వామి ఆరికొండ వెంకటరత్నం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# వ్యాపారస్తులకి ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తాం

**- నెల్లూరుని నెం. 1 స్మార్ట్ సిటీగా మారుస్తాం**

**- మార్వాడీల సహకారం కోరిన నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే...వ్యాపారస్తులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకునేలా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తామని...మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యాపారస్తులకి హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన నెల్లూరు నగరం 46వ డివిజన్ మండపాలవీధిలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని విష్ణు అవతార్ బాబా రాందేవ్ ఆలయాన్ని సందర్శించారు. నారాయణకి ఆలయంలోని మార్వాడీలు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మార్వాడీలతో కలిసి సమావేశమయ్యారు. రానున్న ఎన్నికల్లో మీ అందరికి సహకారం తెలుగుదేశం ప్రభుత్వానికి కావాలని కోరారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. అమరావతి రాజధాని పూర్తయి ఉంటే ప్రపంచంలోనే టాప్ ఐదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి అయి ఉండేదని తెలిపారు. నాకు చంద్రబాబు ఒక టార్గెట్ ఇచ్చారని, ప్రపంచంలోనే టాప్ ఐదు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి అవ్వాలని చెప్పారన్నారు. ఆ సమయంలోనే ఇతర దేశాల్లోని వ్యాపారస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి...మీరు కూడా మా రాష్ట్రానికి రావాలని...పరిశ్రమలు నెలకొల్పాలని కోరడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదల కోసం 11 లక్షల టిడ్కో గృహాలను మంజూరు చేశామన్నారు. అందులో బీజేపీ పాత్ర కూడా ఉందన్నారు. ఒక్కో ఇంటికి రూ. 1.50 లక్షల వంతున కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. చంద్రబాబు కూడా ఎప్పుడు కేంద్ర సహకారం కోరుకుంటారన్నారు. అయితే ఆయన బయటకు రావడానికి ఒకటే కారణమని ప్రత్యేక హోదా అని చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్రం ఓ నిర్ణయం తీసుకుందుని...ఏ రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇవ్వమని చంద్రబాబుకి చెప్పడం జరిగిందన్నారు. ఎప్పుడైనా సరే కేంద్రంతో సఖ్యతగా ఉంటే...మన రాష్ట్రంతోపాటు జిల్లా, నగరాన్ని ఎంతో డెవలప్ చేసుకోవచ్చుని పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో నెల్లూరు నగరాన్ని నేను ఎంతో అభివృద్ధి చేశానో ప్రత్యేక చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రూ. 712 కోట్లతో ఎండ్ టూ ఎండ్ రోడ్లు, అదే విధంగా రూ. 550 కోట్లతో ప్రజలందరికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న మంచి ఉద్దేశంతో సంగం బ్యారేజీ నుంచి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామన్నారు. ఎంపీగా వేమిరెడ్డి గెలిస్తే కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంతోపాటు నేను గెలిస్తే రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి నెల్లూరు నగరాన్ని నెం.1 స్మార్ట్ సిటీగా చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఖచ్చితంగా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, మీరందరూ వ్యాపారాలు ప్రశాంతంగా చేసుకునేందుకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మీ అందరి సహకారంతో మాకు ఎంతో అవసరమని సైకిల్ గుర్తుకి రెండు ఓట్లేసి ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా నారాయణ మార్వాడీలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, మార్వాడీలు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ ని వీడి టీడీపీ లో కి ముగ్గురు వార్డ్ మెంబర్లు





**కోవూరు(మేజర్ న్యూస్ )**నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో "వైసిపి టు టిడిపి" వలసల జోరు చూస్తుంటే ఎన్డీఏ అభ్యర్థిని శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని గెలిపించేందుకు జనం ఫిక్స్ అయిపోయారన్న విషయం అర్థమవుతోంది, ఎన్నికల ప్రచారంలో భాగంగా కోవూరు మండలంలోని పోతిరెడ్డి పాళెంలో పర్యటిస్తున్న శ్రీమతి ప్రశాంతి రెడ్డి మరియు పోలంరెడ్డి దినేష్ రెడ్డి సమక్షంలో ముగ్గురు పంచాయతీ వార్డు సభ్యులతో పాటు దాదాపు యాభై మంది వైసిపి క్రియాశీలక కార్యకర్తలు ఆ పార్టీకి టాటా చెప్పేసి తెలుదేశం పార్టీలో చేరారు. పోతిరెడ్డి పాళెం పంచాయితీ సభ్యులు ఉమ, తిరుమూరు అశోక్ కుమార్ రెడ్డి(శ్రీవిద్య), సందాని బాషాలతో పాటు కాకి వెంకట రమణ, అరం విజయకుమార్, అగిరేకుల విజయకుమార్, జక్కల రాజశేఖర్, నోసన మల్లికార్జున్ తదితరులు వున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థ సేవ చేసే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు టిడిపి అభ్యర్థిగా పోటీలో వుండడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు.రానున్న ఎన్నికలలో కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డి అలాగే నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించు కుంటామన్నారు.

## చీకుర్తి మధు పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.



**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం గొల్లపాలెం కు చెందిన చీకుర్తి మధు అకాల మరణం అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి. బోగోలు మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, ఎలక్షన్ కన్వీనర్ రామచంద్ర కిషోర్, సీనియర్ నాయకులు మాల్యాద్రి, మాచర్ల, అంకులయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కలిసి పని చేయండి... ప్రశాంతిని రెడ్డిని గెలిపించండి



**బుచ్చిరెడ్డిపాలెం మేనేజర్ న్యూస్:-** మండలంలోని నాయకులు మొత్తం కలిసి కట్టుగా పనిచేసే కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నేత రూప్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన దిశ నిర్దేశం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నాయకులు గొడవలు పడకుండా ఏ గ్రామ నేత ఆ గ్రామంలో ఆ ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం జరపాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విజయంలో అందరం పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని అన్ని గ్రామాల నేతలను కార్యకర్తలను విడివిడిగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలోని 20 కౌన్సిల్ స్థానాల వారిని కూడా విడివిడిగా పిలిచి మాట్లాడారు. సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ సమావేశంలో గోవర్ధన్ రెడ్డి, సు రా శ్రీనివాసరెడ్డి, పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, దొడ్ల కోదండరామిరెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి .ఎం.వి. శేషయ్య, బత్తల హరికృష్ణ, దుగ్గి శెట్టి హరినాథ్, ద్వారకానాథ్ రెడ్డి, తులసి సురేష్, , తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ చైతన్య కళాశాలలో మెగా జాబ్ ఫెయిర్ -2024.



**నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్:**నెల్లూరు జిల్లా కాకుటూరు లోని కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ %డ% టెక్నాలజీ, కళాశాలలో మెగా జాబ్ ఫెయిర్ జరిగింది. ఈ జాబ్ ఫెయిర్ కు కళాశాల డైరెక్టర్లు డాక్టర్ శ్రీ ఆర్ .వి కృష్ణ రెడ్డి , పి. రానా ప్రమోద్ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ ఫెయిర్ ను ప్రారంభించారు.జాబ్ ఫెయిర్ లో సుమారుగా 550 మంది విద్యార్థులు పలు కంపెనీలఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 150 మంది విద్యార్థులు పలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు ఆర్ వి కృష్ణారెడ్డి, పర్వత రెడ్డి రానా ప్రమోద్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్లు ఆర్ వి కృష్ణారెడ్డి, పర్వత రెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణ చైతన్య కళాశాల నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్ లో సుమారు 16 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. 155మంది విద్యార్థులు పలు కంపెనీలకు ఎంపికవడం అభినందనీయమని తెలిపారు.కొన్ని ఐటి రిలేటెడ్ కంపెనీలు మొదటి, రెండు రౌండ్లను పూర్తి చేసుకొని చివరి రౌండ్ ఫలితాలను మరో రెండు రోజుల్లో ప్రకటిస్తామని తెలియజేసేయన్నారు. తమ కళాశాల నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఇంత ఎక్కువ మంది ఒకే సారి ఉద్యోగాలు పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అలాగే మారుమూల గ్రామాల నుంచి హాజరైన గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ జాబ్ ఫెయిర్ లో ఉద్యోగాలు సాధించడం ఎంతో సంతోషకరమన్నారు.రాబోవు రోజుల్లో కూడా తమ కళాశాలలో ఇలాంటి క్యాంపస్ డ్రైవ్ లు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో , కళాశాల డీన్లు డాక్టర్ యూ.మల్లికార్జునయ్య , టి జ్యోతి , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం,ప్రసాద్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డి .భానుచంద్ర రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరు కు విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ దంపతులు



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్..)**..మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా నెల్లూరుకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని నగర మేయర్ దంపతులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మేయర్ పొట్లూరి స్రవంతి, జయవర్ధన్ సీఎం జగన్ కు పుష్పగుచ్ఛం అందజేయారు అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేయర్ దంపతులను స్రవంతమ్మ బాగున్నారా అని ఆప్యాయంగా పలకరించారు ఎన్నికల ప్రచారాన్ని బాగా నిర్వహించాలని సూచిస్తూ మీకు మంచి భవిష్యత్తు ఉంటుంది కష్టపడి పనిచేయాలని సూచించారు పార్టీ గెలుపునకు మీ వంతు సహకారం అందించాలని జగన్మోహన్ రెడ్డి కోరారు అనంతరం జిల్లా రాజకీయాల గురించి చర్చించారు

## హసనాపురంలో వైసిపి ఎన్నికల ప్రచారం.



**అనుమ సముద్రం పేట మేజర్ న్యూస్** మండలంలోని హసనాపురం గ్రామంలో మండల వైసిపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో మమేకమై గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు విరివిగా తిరిగి సాగాలంటే మళ్లీ మనమంతా కష్టపడి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలిపారు ఏ గడపకు వెళ్లిన జగన్మోహన్ రెడ్డి , నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేణుంబాక విజయసాయి రెడ్డి అలాగే మన ప్రియతమ నాయకులు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పేట మండల వైసీపీ నాయకులు,హసనాపురం వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని డాక్టర్ మా శిలామణి వైద్యశాల నందు పంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ కె మాశిలామణి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వేసవి తాపం ఎక్కువగా ఉందని తప్పించుకోవడానికి ప్రజలు జాగ్రత్త పడాలన్నారు ఉదయాన్నే 9 లోపల పనులు చూసుకుని ఇంటికి వెళ్లాలన్నారు వడదెబ్బ తగలకుండా పెద్దలు చిన్నలు తగిన జాగ్రత్తలు వహించుకొని ఎండలో తిరిగేటప్పుడు తలపాగా ధరించాలని తెలిపారు అదే విధంగా మనిషి ఆరోగ్యం జాగ్రత్త కనుక తగిన విధంగా నడుచుకోవాలన్నారు గతంలో మనకు భయానకంగా వచ్చిన కరోనా వ్యాధి గురించి మనకు తెలిసిన విషయమేనని ఆయన అన్నారు ప్రస్తుత పరిస్థితులలో రోగాల తీవ్రత కూడా ఉందని కాన్సర్ గుండెపోటు తదితర వ్యాధులు వస్తున్నాయని వాటి నుంచి జాగ్రత్త పడాలని తెలిపారు ముఖ్యంగా చిన్నపిల్లలను ఎండ నుండి తప్పించాలని వారికి తగిన జాగ్రత్తలు వహించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు ఆరోగ్యం ముఖ్యమని గ్రహించి అశ్రద్ధ చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు అనంతరం రోగులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైద్యశాల సిబ్బంది రోగులు ఉన్నారు

# జగన్ సంవత్సర ఆదాయం లక్ష కోట్లు

### మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**మర్రిపాడు మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంవత్సర ఆదాయం లక్ష కోట్లు ఉంటుందని మాజీ మంత్రి మరియు ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం టిడిపి ఆత్మీయ సమావేశానికి పాల్గొని విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక దగ్గర నుండి మద్యం అక్రమాల వరకు సంపాదిస్తూ ముందుకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. మద్యం విధానాలను మార్చి చూపిస్తానని చెప్పి రాష్ట్రంలో తన అనుచరులైన విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినాష్ రెడ్డి లతో కంపెనీలు పెట్టి నేరుగా మద్యం ను తరలిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. పింఛన్ల విషయంలో సచివాలయంలోని ఒక ఉద్యోగి పంపిణీ చేయకుండా ఆపడం దారుణమన్నారు. ఆ పింఛన్లు అలా జరగకుండా మంచాల్లో వృద్ధులను పడుకోబెట్టి తెలుగుదేశం పార్టీపై బురద చల్లడం ఎంత మాత్రం సమంజసం ప్రజలు ఆలోచించాలన్నారు. విశేషం ఏమిటంటే ప్రస్తుత నెలలో పింఛన్లు డబ్బులు అసలు రాలేదని చెప్పడం దారుణమన్నారు. దీంతోపాటుగా సొంత చెల్లెళ్లకు అన్యాయం చేయడం మనం చూస్తున్నామని అన్నారు. మరియు ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి మర్రిపాడు లోని మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిపాడు మండలంలో మిగిలిపోయిన అభివృద్ధిని చేస్తానని



అందుకు ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికల్లో సహకరించాలని కోరారు. గత పది ఏళ్లుగా మరిపాడు మండలంలో ప్రస్తుత ప్రభుత్వంలో ఎంత మాత్రం అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచించాలన్నారు. . ఈ కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతకుమారి తాళ్లూరి గిరినాయుడు మండల టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్ నాయుడు శాఖమూరి నారాయణ చాబోలు సర్పంచ్ పొట్టం శ్రీనివాసులు రెడ్డి టిడిపి జిల్లా కార్యదర్శి గాలిబోయిన లక్ష్మీనరసయ్య మాజీ మండల ఉపాధ్యక్షుడు కోనంకి శ్రీనివాసులు నాయుడు మండల టిడిపి నాయకులు పావులూరి వెంకట్రామయ్య తలచూరు సుబ్బరాయుడు కర్రావుల శ్రీనివాసులు పాలెం పోలయ్య చీరల చెన్నారెడ్డి భీమవరం మాజీ సొసైటీ ప్రెసిడెంట్ చెన్నారెడ్డి శైలజ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం గెలుపే మన లక్ష్యం..!

### చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే సర్దుకుపోదాం..!

### ప్రచారంలో దూసుకుపోతున్న కొండాపురం మండల కన్వీనర్ ఓంకారం..!

### మండల కన్వీనర్ రాజీనామా టీ కప్పుల తుఫాన్..!

**కొండాపురం మేజర్ న్యూస్:**తెలుగుదేశం గెలుపే మన అందరి లక్ష్యం అని, అపర భగీరధుడు పెద్దలు గౌరవనీయులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని అదేవిధంగా అన్నదాన ప్రభువు ఆరోగ్య ప్రదాత అభాగ్యుల ఆపద్బాంధవుడైన తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారిని గెలిపించి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకి కానుక ఇవ్వాల్సిన బాధ్యత మన పైన ఉందని కొండాపురం మండల కన్వీనర్ మారెళ్ళ ఓంకారం తెలిపారు.కొండాపురం మండలం కొమ్మి పంచాయతీలో ఆదివారం 210 , 211,212,213, బూత్ ఇన్చార్జిలతో క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి వెంకటాద్రి ఆధ్వర్యంలో యూనిట్ ఇంచార్జ్ గద్దె రామకృష్ణ సారధ్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కన్వీనర్ ఓంకారం మాట్లాడుతూ, కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయని , క్షణికావేశంలో రాజీనామా చేసానని, నిజం తెలుసుకున్న తర్వాత నిర్ణయం వెనక్కి తీసుకున్నాను అన్నారు. వ్యక్తిగత వ్యాపారాల నిమిత్తం పూర్తిస్థాయిలో పార్టీకి



న్యాయం చేయలేను అనిపించింది అన్నారు. కానీ పెద్దల సూచనలతో రాజీనామాన్ని ఉపసంహరించుకున్నానని, కాకర్ల సురేష్ వేమిరెడ్డి ప్రభాకర్ల గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అందులో భాగంగా బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించామన్నారు.కనుక నా రాజీనామా టీ కప్పుల తుఫాను లాంటిదని పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య పోలినేనిరమేష్ చెరుకూరి శేషయ్య చెరుకూరి వెంకటప్ప నాయుడు షేక్ ఖాసీం కాసుల బాదుల్లా ఆకుల మహేష్ గుంటూరు యోనా బాలభాస్కర్ మండల పరిశీలిస్తున్న సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# 18వ డివిజన్ లో వైసీపీలో నూతన చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు నియోజకవర్గంలోని 18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో తెలుగుదేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. అడివిజన్లోని 25 తెలుగుదేశం పార్టీ సానుభూతి కుటుంబాలు ఆదివారం సాయంత్రం నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 18 డివిజన్ కార్పొరేటర్ టి అశోక్ కుమార్ సహకారంతో జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ దారా వంశీ తదితరుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్



కుమార్ రెడ్డి, డివిజన్ నాయకులు మారంరెడ్డి కుమార్ రెడ్డి, బండారు సతీష్ రెడ్డి, బలరాం, అనిల్, కిషోర్, రామ సుబ్బారెడ్డి, రామనారాయణరెడ్డి, సోమన్న, రమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరసయ్య, డి అశోక్, సుధీర్, పాపారావు పుట్టా విజయ్ కుమార్ రెడ్డి, పఠాన్ బాబు, ఎద్దుల వెంకటరెడ్డి, కల్లూరు జనార్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంత్రి కాకాణి ప్రత్యేక పూజలు..

**పొదలకూరు(మేజర్ న్యూస్ )** పొదలకూరు పట్టణంలో వెలసి ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం రాత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయన పంచాయతీ బస్టాండ్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి ర్యాలీగా క్రిక్కిరిసిన జన సందోహం మధ్య ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాకాణి కి వేదమంత్రాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలాగే ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఆర్యవైశ్య సోదరులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కాకాణి ని ఆత్మీయంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాకాణి కుమార్తె పూజిత, పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి



శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీ షేక్ షాకిరా బేగం, వార్డు మెంబర్ ఆకులూరు వెంకట అనురాధ,ఆర్యవైశ్య మిత్ర మండలి ప్రతినిధి ఆదూరు వెంకటసుబ్బయ్య, ఆర్యవైశ్య నాయకులు ఆకులూరు హేమంత్ కుమార్, మండల వైకాపా నాయకులు లక్కాకుల ఆనందరావు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి.. అరాచకానికి జగన్ పాలనే పరాకాష్ట









## నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసా
## మరల వారిని గెలిపిస్తే రాష్ట్రం రావణకాష్టమే
## నియోజకవర్గానికి మేకపాటి సోదరులే దురదృష్టకరం
## ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ఎండను సైతం లెక్కచేయని నిరీక్షణతో.. త్రయ పార్టీల వేలాది కార్యకర్తల నినాదాలతో సాగరం పురవీధులు పసుపుమయం అయ్యాయి. కిక్కిరిసిన సభా ప్రాంగణ తీరు మండల టిడిపిలో నూతన ఉత్తేజాన్ని నింపింది. మండల కేంద్రమైన అనంతసాగరంలో ఆదివారం ప్రజా గళం అడుగడుగునా నేతలకు ఘన నిరాజనాలతో కొనసాగింది. బద్వేల్ రోడ్డు సెంటర్ నుండి ఆనం కు జై కొడుతూ టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు ,నాయకులు, అభిమానులు సభా ప్రాంగణం వరకు రోడ్ షో నిర్వహించారు.

**ఆనం అంటే పేరు కాదు ఒక బ్రాండ్**

సభాస్థలిలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, కొమ్మి లక్ష్మణ నాయుడు ఆనం ను ఉద్దేశించి మాట్లాడారు. ఆనం కుటుంబానికి నియోజకవర్గంలో ప్రజాదరణ మెండుగా ఉందని వారన్నారు. అభివృద్ధికి పునాది వేసింది పనులు కార్యాచరణ చేపట్టింది ఆనం రామనారాయణరెడ్డి అని అన్నారు. ఆనం అంటే అభివృద్ధి అని గత పురోగతి పనులను చూసి ఓటు వేయాలని వారి కోరారు.రాబోవు ఎన్నిక రాష్ట్ర భవిష్యత్తు ను నిర్ణయించేదని, అభివృద్ధి అధోగతి పాలు కాకుండా ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి నీ చేసుకోవాల్సిన బాధ్యత ఉంది అన్నారు.

**అవినీతికి అరాచకానికి జగన్ పాలనే పరాకాష్ట**

దౌర్జన్యాలతో, దాడులతో, కక్ష సాధింపు చర్యలు చేపట్టి, అవినీతి, అరాచకమే పార్టీ అజెండాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రావణకాష్టంగా చేశాడని ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు అంటూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు సంపదను సృష్టించాకే సంక్షేమ పథకాల ను పంచుతాడని గాడి తప్పిన రాష్ట్రాన్ని మరల పట్టాలు ఎక్కించే సత్తా ఆయనకే ఉంది అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా ఇచ్చేందుకే కూటమి ఏర్పడిందని, మంత్రి పదవి పంపకాలకు కాదని అన్నారు. సొంత బాబాయికి గుండెపోటు నుంచి గొడ్డలి వేటు పడేలా చేశారని తన చెల్లెలు షర్మిల, సునీత చెబుతుండటం జగన్ రాక్షస పాలన ఓ మచ్చుతునక అన్నారు.ఒక మహానుభావుడు కడుపున దుర్మార్గుడు పుడతాడని అనుకోలేదన్నారు. రాష్ట్రంలో పదుల సంఖ్యలో విలాసవంతమైన ప్యాలస్ లను నిర్మించుకుని రాష్ట్ర ప్రజల ఆదాయాన్ని గండి కొట్టారన్నారు. ఇక మేకపాటి సోదరులను ప్రస్తావిస్తూ దివంగత మాజీ మంత్రి గౌతమ్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి నియోజకవర్గానికి దురదృష్టకరంగా ఉన్నారన్నారు.గడిచిన 10 ఏళ్లలో ఎలాంటి అభివృద్ధి చేశారు చెప్పగలరా అని ప్రశ్నించారు. అభివృద్ధి అన్నది వారి హయాంలో శూన్యమని వాటి అర్థమే తెలియని వారు ఆ సోదరులు అన్నారు. కేరళ రాష్ట్రంలో జాతీయ రహదారి రోడ్డు నిర్మాణంలో అవినీతి చేసి క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తి ప్రస్తుత ఎమ్మెల్యే అని ఎద్దేవా చేశారు. నెల్లూరు జిల్లా ఎంపీ అభ్యర్థిగా ఆ పార్టీ వ్యక్తి విజయసాయిరెడ్డి ది కోర్టు కేసుల పర్వమేనని అన్నారు. తన 35 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో 17 సంవత్సరాల పాటు నలుగురు ముఖ్యమంత్రుల వద్ద ఆయా శాఖల మంత్రిగా పనిచేశానన్నారు. ఏనాడు తాను అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడం కానీ జరగలేదన్నారు.

**అభివృద్ధి ప్రారంభించా.. దానిని పూర్తి చేస్తా**

నియోజకవర్గంలో లోని అన్ని మండలాల్లో తాను మంత్రిగా ఉన్నప్పుడు పలు అభివృద్ధి పనులు ప్రారంభించాను అన్నారు. కొన్ని పనులు పూర్తికాగా తనకు అవకాశం లేకనే మిగిలినవి చేయలేని పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఆత్మకూరు నుంచి సోమశిల వరకు తన హయాంలో రోడ్లను 25 కోట్ల రూపాయలతో నిర్మించానన్నారు. గంగుంట నుంచి అనంతసాగరం వరకు ఆర్ అండ్ బి లో భాగంగా 13 కోట్లతో రోడ్ల పనులకు కృషి చేశానన్నారు. పంచాయతీ రాజ్ క్రింద మండలంలో 21 కోట్ల రూపాయలతో వంతెనలు, రహదారులు, డ్రైన్లను నూతన పరిచానన్నారు. హై లెవెల్ కెనాలకు 1600 కోట్లతో అంకురార్పణ చేసి మెట్ట ప్రాంత ప్రజల సాగు త్రాగునీటి అవసరాలకు తాను శ్రీకారం చుట్టానన్నారు. సోమశిల లో పంప్ హౌస్ నిర్మాణం చేపట్టే క్రమంలో ఎన్నో అవాంతరాలు ఎదురైనా అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఎడతెగకుండా చర్చలు జరిపి మంచినీటి పైపులైను నిర్మించి ఆత్మ కొరకు నీటిని పంపిణీ జరిగేలా చూసానన్నారు. గతంలో వచ్చిన వరదలతో సోమేశ్వర ఆలయం దెబ్బతినగా 13 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి సమర్పించిన ఫలితం లేకుండా పోయింది అన్నారు. సోమశిల ప్రాజెక్టు వద్ద ఆఫ్రాన్ అభివృద్ధి పనులు చేపట్టని దుస్థితి ఈ ప్రభుత్వానిది అని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలపై తనకు విశ్వాసం ఉందని ఓటర్లు తెలివైన వారిని అంతా గమనిస్తున్నారని అన్నారు. మాటలు చెప్పే ఎమ్మెల్యే కావాలా చేసి చూపించే వారు కావాలా వివేచనతో యోచించాలని అభ్యర్థించారు. తాను మంత్రిగా ఉన్న హయాంలో పలు అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని తనకు ఎమ్మెల్యేగా మరల అవకాశం ఇస్తే వాటిని పూర్తిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలుపుకుంటానని కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మణ నాయుడు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంతి కుమారి, ఆత్మకూరు నియోజకవర్గం జనసేన అధ్యక్షుడు నలిశెట్టి శ్రీధర్, ఆత్మకూరు బిజెపి అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మునగపాటి సునీత నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు లో వేమిరెడ్డి దంపతులు....



**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్ )**బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో కోవూరు ఎన్డీఏ అభ్యర్థిని శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి ముస్లిం సోదరులు ఆత్మీయ స్వాగతం పలికారు. స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు బచ్చేభాయ్ ఆధ్వర్యంలో జరిగిన రంజాన్ ఉపావాస దీక్ష విరమణ( ఇఫ్తార్) విందులో శ్రీమతి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఇస్లామిక్ సాంప్రదాయ చాదర్ అనే వస్త్రం తలపై కప్పి ప్రశాంతి రెడ్డికి ముస్లిం మహిళలు ఇఫ్తార్ కార్యక్రమానికి ఆహ్వానం పలికారు. ఉపావాస దీక్షలో వున్న ముస్లిం సోదరులకు శ్రీమతి ప్రశాంతి రెడ్డి ఖర్జూరాలిచ్చి ఉపావాసదీక్ష విరమణ ప్రార్ధనలో ఆసీనులయ్యారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేసిన మత పెద్దలు శ్రీమతి ప్రశాంతి రెడ్డివిజయాన్ని ప్రసాదించాలని సర్వేశ్వరుడైన అల్లాహ్ పేరుతో దువా చేశారు. ఈ ఇఫ్తార్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మైనార్టీల అభ్యున్నతి కోసం ఎన్నో చేశా...

**- బారాషహీద్ దర్గా, షాదీమంజిల్‌లు అభివృద్ధి చేసింది నేనే**

**- వీబీఎస్ కళ్యాణ మండపంలో ఇఫ్తార్ విందు**

**- ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ పొంగూరు నారాయణ, వేమిరెడ్డి, అబ్దుల్ అజీజ్**

**- కార్పొరేటర్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో నారాయణకు ఘన స్వాగతం**



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 48వ డివిజన్ విశ్వ బ్రాహ్మణ కళ్యాణ మండపంలో స్థానిక కార్పొరేటర్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ విచ్చేశారు. ముందుగా ముస్లిం మైనార్టీ సోదరులు వారికి ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. తదనంతరం ముస్లీంసోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపిస్తే నెల్లూరును మోడల్‌సిటీగా మారుస్తామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశానని చెప్పారు. గతంలో మేయర్‌గా అబ్దుల్ అజీజ్ ఉన్నప్పుడు తన సహకారంతో ఈ షాదీమంజిల్ నిర్మించడం జరిగిందని చెప్పారు. నిరుపేదల కోసం నిర్మించిన షాదీమంజిల్‌లో ఎక్కువ వ్యయం అవుతుందని తెలిసిందని, అయితే అందుకు ప్రత్యామ్నయంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో తాను మంజూరు చేయించిన మహిళా కళాశాలలో అనేక మంది చదువుకుని నేడు ఉన్నతస్థితిలో ఉన్నామని చెబుతుండడం సంతోషంగా ఉందని చెప్పారు. తన హయాంలో 5260 కోట్ల రూపాయల నిధులతో నెల్లూరును ఎంతో డెవలప్‌మెంట్ చేశానన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే... అటు కేంద్ర, ఇటు రాష్ట్ర నిధులతో నెల్లూరును సస్యశ్యామలంగా మారుస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టీడీపీ, ఎన్‌డీఏ ప్రభుత్వాల హయాంలోనే ముస్లీంల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. అత్యద్భుతంగా షాదీమంజిల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నారాయణను అభినందిస్తున్నట్లు తెలిపారు.. వీపీఆర్ ముస్లీంమైనార్టీలకు వ్యతిరేకం కాదన్నారు. నారాయణ, వీపీఆర్ ఇద్దరు కలిసి నెల్లూరును మోడల్‌సిటీగా చేస్తారని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని అబ్దుల్ అజీజ్ కోరారు. ఈ కార్యక్రమంలో 47, 48, 49 డివిజన్ల ముస్లీంమైనార్టీ సోదరులు, టీడీపీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.